సాక్షి
విశాఖపట్నం

ఆదివారం । 28 । సెప్టెంబర్ । 2025

నిర్మాణంలో జాప్యం.. నిత్యం నరకం





కంచరపాలెం నుంచి 104 ఏరియా మధ్యలో సాగుతున్న పనులు

థర్డ్, ఫోర్త్ రైల్వే లైన్ల పనులు ప్యాసింజర్ వేగంతోనే..!

- పెరుగుతున్న రాకపోకల కారణంగా విశాఖ చేరుకోని చాలా రైళ్లు
- ఔటర్‌లో గంటల తరబడి ప్లాట్ ఫాం కోసం ఎదురుచూపులు
- రద్దీ పేరుతో మరికొన్ని రైళ్లు బైపాస్ మీదుగా మళ్లింపు

సాక్షి, విశాఖపట్నం: విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు సమీపం(ఔటర్)లోకి చేరుకున్న రైలు.. ప్లాట్‌ఫాం పైకి రావడానికి కనీసం అరగంట సమయం పడుతోంది. స్టేషన్‌లో విపరీతంగా పెరుగుతున్న రైళ్ల రద్దీయే ఇందుకు ప్రధాన కారణం. ఈ సమస్యకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించిన రైల్వే అధికారులు.. సింహాచలం వద్ద మూడో, నాలుగో లైన్ల నిర్మాణాన్ని ప్రతిపాదించారు. మూడో లైన్‌కు అనుమతి లభించి దశాబ్దం దాటింది. నాలుగో లైన్‌కు పచ్చజెండా ఊపి నాలుగేళ్లు గడిచాయి. అయినా, పనుల పురోగతి మాత్రం నత్తనడకన సాగుతోంది. ఈ రెండు లైన్లు పూర్తయితే.. విశాఖపట్నం రాకుండానే బైపాస్ మీదుగా రైళ్ల రాకపోకలకు చెక్ పడే అవకాశం ఉంది. కానీ, రైల్వే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ నిర్మాణ పనులు పాసింజర్ రైలులా నెమ్మదిగా సాగుతున్నాయి. అయితే తాజాగా ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణకు అడ్డంకులు తొలగడంతో, ఇకపై పనులు సూపర్ ఫాస్ట్‌లా వేగవంతం అవుతాయని వాల్తేరు డివిజన్ అధికారులు చెబుతున్నారు.

విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఒక టెర్మినల్ పాయింట్. స్టేషన్ ముందు సముద్ర తీరం ఉండటంతో రైళ్లు ముందుకు వెళ్లే మార్గం లేదు. స్టేషన్‌కు వచ్చిన రైలు తిరిగి వెళ్లాలంటే.. ఇంజిన్‌ను బోగీల నుంచి విడదీసి, వెనుక వైపునకు వచ్చి మరలా కలపాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు కనీసం 20 నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది. అప్పటివరకు రైలు ప్లాట్‌ఫాంపైనే నిలిచి ఉంటుంది. దీంతో కొత్త రైళ్లు రావడానికి ప్లాట్‌ఫాంలు అందుబాటులో ఉండవు. ఫలితంగా విశాఖ వచ్చే రైళ్లన్నీ స్టేషన్ బయటే గంటల తరబడి నిలిచిపోతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకే మూడో మూడో లైన్ ఏర్పాటు చేస్తామని రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. మూడో లైన్ పూర్తయ్యాక నాలుగో లైన్ కూడా నిర్మాణం చేపడతామని స్పష్టం చేసింది. అందుకే ఈ రెండు లైన్ల నిర్మాణానికి వేర్వేరు దశల్లో నిధులు మంజూరు చేసింది.

నత్తనడకన పనులు

విశాఖపట్నం నుంచి గోపాలపట్నం వరకు సుమారు 8 కిలోమీటర్ల మేర మూడో రైల్వే లైన్‌ను నిర్మించాలని 2015–16లో నిర్ణయించారు. 2017–18 బడ్జెట్‌లో సర్వే కోసం నిధులు కేటాయించగా, అది పూర్తి కావడానికి ఏళ్లు పట్టింది. సర్వే పూర్తయ్యాక, ఆరేళ్ల కిందట ఆధునిక మూడో లైన్ నిర్మాణానికి రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత 2022లో నాలుగో లైన్ నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అప్పటి డీఆర్‌ఎం అనూప్ కుమార్ సత్పతి చొరవతో ఈ ప్రతిపాదనకు రైల్వే బోర్డు వెంటనే ఆమోదముద్ర వేసింది. మొత్తం 15.31 కిలోమీటర్ల మేర ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాల కోసం రూ.159.47 కోట్లు మంజూరు చేసింది. 2021–22లో మూడో లైన్ పనులు, ఈ ఏడాది నాలుగో లైన్ పనులు ప్రారంభమయ్యాయి. కానీ.. ఇప్పటివరకు మూడో లైన్ పనులు 50 శాతం కూడా పూర్తి కాలేదు.

అధికారుల నిర్లక్ష్యం..

దశాబ్ద కాలం గడుస్తున్నా మూడో లైన్ పూర్తి కాకపోవడానికి ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని వాల్తేరు రైల్వే వర్గాలు ఆరోపిస్తున్నాయి. పనుల పర్యవేక్షణ కొరవడటంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడైనా జోన్ అధికారులు పనుల పరిశీలనకు వస్తారని తెలిస్తే.. ముందుగానే కాంట్రాక్టర్లకు సమాచారం ఇస్తున్నట్లు సమాచారం. దీంతో తనిఖీలకు ముందు రోజు మాత్రమే పనులు మొదలుపెడుతున్నారని, వారు వెళ్లగానే మళ్లీ పనులు ఆపేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని వల్ల కాంట్రాక్టర్లు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా మారింది. థర్డ్‌లైన్ తర్వాత పలు జోన్ల పరిధిలో వచ్చిన ప్రతిపాదనలకు సంబంధించి పనులు చురుగ్గా సాగుతున్నా.. ఇక్కడ మాత్రం 'ఎక్కడ వేసిన గొంగళి'అన్న చందంగా పరిస్థితి తయారైంది.

కొలిక్కి వచ్చిన భూసేకరణ

ఈ రెండు లైన్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ విడతల వారీగా సాగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైల్వే స్టేషన్ సమీపంలోని బ్లాక్ నం .7లోని 15,150 నంబర్ల మధ్య 10,333 చదరపు అడుగుల భూమి అవసరమని గుర్తించి, అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేశారు. ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో, భూసేకరణకు మార్గం సుగమమైంది. దీంతో ఇకపై పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, 8 కిలోమీటర్ల మేర పూర్తిస్థాయి ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థతో పాటు విద్యుదీకరణ పనులు కూడా చేపట్టనున్నారు.



పూర్తయితే ప్రయాణం సాఫీ

ఈ రెండు లైన్లు పూర్తయితే విశాఖపట్నం–దువ్వాడ–సింహాచలం మధ్య రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయి. స్టేషన్‌లో రైళ్లు నిలిచిపోయే సమయం తగ్గి, ప్రయాణికులకు ఆటంకాలు తొలగిపోతాయి. ఇప్పటికే సింహాచలం–గోపాలపట్నం–విశాఖపట్నం, దువ్వాడ–గోపాలపట్నం మధ్య ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. ఈ మూడో, నాలుగో లైన్లు కూడా పూర్తయితే, స్టేషన్ బయట గంటల తరబడి రైళ్లు ఆగాల్సిన అవసరం ఉండదని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



నిలిచిపోయిన పనులు

కూటమి అరాచకాలకు 'డిజిటల్ బుక్'తో బుద్ధి చెబుతాం



'డిజిటల్ బుక్' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్‌కుమార్, మొల్లి అప్పారావు, దేవన్‌రెడ్డి, మాజీ మేయర్ హరి వెంకట కుమారి, మాజీ ఎమ్మెల్యే వెంకట్రామయ్య తదితరులు

- రెడ్‌బుక్ అంటున్న వారికి డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో చూపిస్తాం
- 'డిజిటల్ బుక్' పోస్టర్‌ను ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు

సాక్షి, విశాఖపట్నం: అధికార మదంతో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల అరాచకాలకు తగిన బుద్ధి చెప్పేందుకే తమ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 'డిజిటల్ బుక్'ను తీసుకొచ్చారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు స్పష్టం చేశారు. శనివారం మద్దిలపాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, దేవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, మాజీ మేయర్ హరి వెంకట కుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌తో కలిసి కేకే రాజు ఈ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. కేకే రాజు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం 'రెడ్ బుక్' పేరిట వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, సోషల్ మీడి యా యాక్టివిస్టులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించి వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఈ డిజిటల్ బుక్ వారికి చట్టబద్ధంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు. అక్రమంగా పెట్టిన ప్రతి కేసుకూ ఈ డిజిటల్ బుక్ సమాధానంగా ఉంటుందని, చర్యకు ప్రతిచర్య అనేది తమ నాయకుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్‌లో పొందుపరిచారన్నారు. వైఎస్సార్‌సీపీలో ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందనేదానికి ఈ డిజిటల్ బుక్ ఒక నిదర్శనమని కేకే రాజు పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కోలా గురువులు, రాష్ట్ర మత్స్యకార విభాగం అధ్యక్షుడు పేర్ల విజయచందర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు బోని శివరామకృష్ణ, సునీల్, పేడాడ రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, బర్కత్ అలీ, పులగం కొండారెడ్డి, సేనాపతి అప్పారావు, సకలభక్తుల ప్రసాద్ రావు, కర్రి రామి రెడ్డి, బొండా ఉమా మహేశ్వర రావు, మారుతీ ప్రసాద్, వాసుపల్లి యల్లాజీ, జీలకర్ర నాగేంద్ర, దేవరకొండ మార్కెండేయులు, నీలి రవి, పార్టీ మాజీ చైర్మన్లు పిల్లా సుజాత సత్యనారాయణ, అల్లంపల్లి రాజు బాబు, మాజీ సీఎస్‌సీ సభ్యులు డాక్టర్ జహీర్ అహ్మద్, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, ఉమ్మడి స్వాతి స్వాతి, అనిల్ కుమార్ రాజు కటారి, సాధి పద్మ రెడ్డి , బిపిన్ కుమార్ జైన్, శశికళ, డివిజన్ కమిటి సభ్యులు కేఆర్ పాత్రుడు, పల్లా దుర్గారావు, సుబ్రహ్మణ్యం, ఉమ్మడి దాస్, భయ్య వరపు రాధ, జీవీడబ్ల్యూ జోసెఫ్, పామేటి బాబ్జీ, రమణి రెడ్డి, శ్రీనివాస రెడ్డి పులగం, పలివెల ఈశ్వరి, విజయ్ భాస్కర్, కాళిదాసు రెడ్డి, మంచా నాగ మల్లేశ్వరి, తిరుమలరావు, మౌలికా రెడ్డి, సీరట్ల శ్రీనివాస్, గర్భపు అనిల్ శర్మ, బంగారు భవానీ శ్రీదేవి వర్మ, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా విశాఖ

- కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- సందడిగా పర్యాటక దినోత్సవం



వేడకను ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

బీచ్‌రోడ్డు: డొమెస్టిక్ పర్యాటకంతో పాటు, అంతర్జాతీయ పర్యాటకానికి విశాఖను చిరునామాగా తీర్చిదిద్దేందుకు అవిరళ కృషి చేస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశాఖను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ, పర్యాటక రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇటీవల నగరంలో అందుబాటులోకి వచ్చిన కొత్త పర్యాటక ఆకర్షణలను ఆయన గుర్తు చేశారు. వీటిలో డబుల్ డెక్కర్ బస్సు, యూహెచ్3హెచ్ మ్యూజియం, యాత్రీ నివాస్ పునఃప్రారంభం వంటి నూతన ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే విధంగా బీచ్ కారిడార్‌లో పలు రకాల వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, పర్యాటక శాఖ పరిధిలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని, మరిన్ని హోటళ్లు, రిసార్టులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా కొన్నింటికి భూ కేటాయింపులు కూడా జరిగాయని వివరించారు. ఉత్తరాంధ్ర, దిగువ దక్షిణాంధ్ర ప్రాంతాలను కలుపుతూ టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రానున్న రెండు మూడేళ్లలో పర్యాటకంగా వినూత్న ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని, విశాఖ రూపురేఖలు మరింత మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్వరలో భీమిలి, విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తామన్నారు. వచ్చే ఫిబ్రవరిలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, విశాఖ పరేడ్ నిర్వహిస్తామని, ఇటీవల జరిగిన ఫుడ్ ఫెస్టివల్ మాదిరిగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి జె. మాధవి, డీవీఎం జగదీశ్, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం



మార్కండేయులు



శ్రీదేవి వర్మ



కల్పన

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించారు. జిల్లా ఇంటిలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడిగా దేవరకొండ మార్కండేయులు(విశాఖ తూర్పు), వైఎస్సార్ టీచర్స్ ఫోరం (వైఎస్సార్ టీఎఫ్) అధ్యక్షురాలిగా కాటికల కల్పన(గాజువాక), అంగన్‌వాడీ వింగ్ జిల్లా అధ్యక్షురాలిగా శ్రీదేవి వర్మ పెనుమత్స(విశాఖ పశ్చిమ) నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

దసరా రద్దీ.. కిక్కిరిసిన బస్సులు



దసరా సెలవులు ప్రారంభం కావడంతో స్వగ్రామాలకు బయలుదేరిన ప్రయాణికులతో ఆర్టీసీ కాంప్లెక్స్ కిక్కిరిసిపోయింది. బస్సులు ఎక్కేందుకు ప్రయాణికులు ఒకరితో ఒకరు పోటీ పడుతూ కనిపించడంతో కాంప్లెక్స్ మొత్తం సందడిగా మారింది.

-ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

పర్యాటక ప్రాంతాలకు క్యూ

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వీఎంఆర్‌డీఏ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని వీఎంఆర్‌డీఏ పరిధిలోని పర్యాటక పార్కులు, ప్రాంతాలకు ఉచిత ప్రవేశం కల్పించడంతో నగరవాసులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బీచ్ రోడ్డులోని ప్రధాన ఆకర్షణలైన టీయూ–142 యుద్ధ విమాన మ్యూజియం, హెలికాప్టర్ మ్యూజియం, కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియంల వద్ద సందర్శకులు బారులు తీరారు. పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా ఈ ప్రాంతాలను సందర్శించి ఆనందించారు. దీంతో బీచ్ రోడ్డు ప్రాంతం సందర్శకులతో సందడిగా మారింది.

-ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం





డీఎస్సీ తుది జాబితాపై ఫిర్యాదులకు అక్టోబరు 25 వరకు గడువు

ఆరిలోవ: డీఎస్సీ–2025 తుది ఎంపిక జాబితాపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించడానికి అక్టోబరు 25 వరకు గడువు ఉందని రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడీ) జోన్–1 బి. విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ తుది ఎంపిక జాబితా ఈ నెల 15న విడుదల చేసి వెబ్‌సైట్‌లో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థనలను పరిష్కరించడానికి జోనల్ పరిధిలో ఇద్దరు డీఈవోల కమిటీ, రాష్ట్ర స్థాయిలో ముగ్గురు విద్యాశాఖ అధికారులతో మరో కమిటీని ఏర్పాటు చేశారు. అభ్యర్థులు ముందుగా జోనల్ కమిటీకి ఫిర్యాదులు చేసుకోవాలని, వాటిని డీఈవోలు పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. జోనల్ కమిటీ నిర్ణయంతో అభ్యర్థులు సంతృప్తి చెందకపోతే, రాష్ట్ర కమిటీకి అభ్యర్థనలు పంపించవచ్చన్నారు. రాష్ట్ర కమిటీ తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. అభ్యర్థులు చేసిన అభ్యర్థనలు 30 రోజుల్లో పరిష్కారమవుతాయని తెలిపారు. అక్టోబరు 25 తర్వాత వచ్చే అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోబోమని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ఫిర్యాదులకు సంబంధించిన ప్రింటెడ్ హార్డ్ కాపీని గడువులోగా సంబంధిత కమిటీకి పంపించాలన్నారు. జోన్–1 పరిధిలోని అభ్యర్థులు తమ అభ్యర్థనలను mdscgrievance.z1@apschooledu.in ఈమెయిల్ ఐడీకి కూడా పంపించవచ్చని తెలిపారు.

సమాజ అభివృద్ధికి బాలికా విద్య కీలకం


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు

విశాఖ లీగల్: సమాజ పురోగతికి బాలికలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, కౌమార వివాహాల వల్ల కలిగే నష్టాలపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల బాలికలు ఆరోగ్య సమస్యలతో పాటు అనేక సామాజిక సమస్యలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. బాలికలు కనీసం డిగ్రీ వరకు చదువుకొని, ఆ తర్వాత మాత్రమే వివాహానికి అంగీకారం తెలపాలని సూచించారు. కనీస వివాహ వయసు 21 సంవత్సరాలుగా ఉందని, చట్ట వ్యతిరేకమైన వివాహాలు చేస్తే కఠిన శిక్షలు తప్పవని న్యాయమూర్తి హెచ్చరించారు. చిన్నతనంలో బాలికలను ఇబ్బంది పెట్టి వివాహాలు చేయడం, చదువుకు దూరంగా ఉంచడం వల్ల కలిగే నష్టానికి కుటుంబంతో పాటు సమాజం మొత్తం బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రమాలక్ష్మి మాట్లాడుతూ బాలికలు విద్య, మానసిక, శారీరక, కుటుంబ సమస్యలకు గురైతే తక్షణమే న్యాయ సేవా ప్రాధికార సంస్థను సంప్రదించవచ్చన్నారు. విద్యా శాఖ డైరెక్టర్ మాధవి, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పారాలీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పవర్ స్టార్‌లో.. పవర్ లేదు

- బాలకృష్ణ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం మౌనం ఎందుకు?
- సొంత అన్న కోసం కూడా ప్రశ్నించకపోతే ఇంకెవరిని ప్రశ్నిస్తారు..
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ ధ్వజం



సాక్షి, విశాఖపట్నం: అసెంబ్లీలో సొంత అన్నయ్యపై ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మౌనం ఎందుకో చెప్పాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసం పవన్ కల్యాణ్ తన నాలుకను ఎలా కావాలంటే అలా తిప్పుతారని ఎద్దేవా చేశారు. గతంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.. మెగాస్టార్ చిరంజీవిని ఇంటికి పిలిచి భోజనం పెట్టి ఆత్మీయతను కనబరిచినా, అవమానించారని పవన్ కల్యాణ్ తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారన్నారు. ఇప్పుడు అసెంబ్లీ వేదికగా బాలకృష్ణ చిరంజీవిని ఇష్టానుసారంగా మాట్లాడితే.. పవన్ మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని చిరంజీవి అభిమానులు సైతం బాలకృష్ణ వ్యాఖ్యలపై రగిలిపోతుంటే.. తమ్ముడు పవన్ మొద్దు నిద్ర వహించడం ఎందుకో అర్థం కావడం లేదంటూ విమర్శించారు. సినీ జీవితంలో, ఎన్నికల ముందు మీ గెలుపునకు సాయం చేసిన చిరంజీవి కోసం మాట్లాడకపోతే, మరి ఇంకెవరి కోసం మాట్లాడతారు? అంటూ ప్రశ్నించారు. చిరంజీవి ఫ్యాన్స్ సైతం ఛీత్కరించే పరిస్థితి నెలకొందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో గౌరవం ఇచ్చారని చిరంజీవే స్వయంగా లేఖ ద్వారా ప్రజలకు వాస్తవాలు చెప్పారన్నారు. నటుడు, దర్శక నిర్మాత ఆర్.నారాయణమూర్తి ఈ వ్యవహారంపై స్పందిస్తూ గత ప్రభుత్వం సినిమా వాళ్లను అవమానించలేదని చెప్పారని గుర్తు చేశారు. బాలకృష్ణ లాంటి కుసంస్కారంతో కూడిన వ్యక్తులు ఎన్ని అబద్ధాలు మాట్లాడినా.. ప్రజల్లో చిరంజీవి ఎప్పటికీ మెగాస్టారే అని గుర్తు పెట్టుకోవాలన్నారు.

మిట్టల్ స్టీల్‌కు సేవ ఆపండి

- విశాఖ ఉక్కుకు సొంత గనులు సాధించండి
- అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల డిమాండ్


నినాదాలు చేస్తున్న కార్మిక ప్రజాసంఘా నేతలు

బీచ్‌రోడ్డు: కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తూ.. ప్రైవేట్ సంస్థ అయిన ఆర్సెలర్ మిట్టల్ సేవలో తరిస్తోందని విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శనివారం జేఏసీ ఆధ్వర్యంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలో ఏర్పాటు చేయనున్న ఆర్సెలర్ మిట్టల్ ప్రైవేట్ స్టీల్ ప్లాంట్‌పై చూపిస్తున్న తపన విశాఖ స్టీల్ ప్లాంట్‌పై చూపకపోవడం ప్రజలను వంచించడమే అన్నారు. మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని విశాఖ ఎంపీ శ్రీభరత్‌తో సహా టీడీపీ ఎంపీలు కేంద్ర ఉక్కు శాఖా మంత్రిని కలవడం, ప్రజాభిప్రాయ సేకరణ ఆఘమేఘాల మీద చేపట్టడంలో ఆంత్యమేంటని ప్రశ్నించారు. విశాఖ ఉక్కుకు సొంత గనులు గురించి వీరు నోరు విప్పకపోవడం ప్రజలకు ద్రోహం చేయడమే అన్నారు. సొంతగనులు లేకుండా ఏ ఉక్కు పరిశ్రమ మనుగడ సాగించలేదని, లాభాల బాట పట్టలేదని ప్రధాని మోదీ, చంద్రబాబుకు తెలుసు అన్నారు. విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించే వరకు మిట్టల్ స్టీల్ ప్లాట్‌కు గనులు కేటాయించవద్దని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా జేఏసీ చైర్మన్ జగ్గు నాయుడు, విశాఖ ఉక్కు పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుతరావు, ఐఎఫ్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.100 కోట్ల విలువైన భూమి స్వాధీనం


స్వాధీనం చేసుకున్న భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన జీవీఎంసీ సిబ్బంది

మధురవాడ: మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్, మానం ఆంజనేయులు కాలనీకి సమీపంలోని సుమారు రూ.100 కోట్ల విలువ చేసే భూమిని శనివారం వీఎంఆర్డీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధురవాడ రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 126/4లో సుమారు 3 ఎకరాల విస్తీర్ణం గల డీ–ఫారం భూమి ఉంది. వీఎంఆర్డీఏ ఎస్టేట్ ఆఫీసర్ దయానిధి, డిప్యూటీ ఈఈ సుధీర్, డిప్యూటీ డీఈ శిరీష, ఏఈ శర్మ తదితరులు పోలీసుల బందోబస్తు మధ్య ప్రైవేట్ వ్యక్తి ఆధీనంలో ఉన్న ఈ భూమిని స్వాధీనం చేసుకుని, హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఆ భూమిలో లెవెలింగ్, ఫెన్సింగ్ పనులు చేపట్టారు.

సంతానలక్ష్మిగా కనకమహాలక్ష్మి


సంతానలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చిన కనకమహాలక్ష్మి

డాబాగార్డెన్స్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం కనకమహాలక్ష్మి సంతానలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి కలువపూలతో సహస్రనామార్చన నిర్వహించారు. అలంకరణకు నగరానికి చెందిన పి సంతోష్‌కుమార్‌రెడ్డి (వైఎస్సార్ సీపీ సింగపూర్ కో కన్వీనర్) డాక్టర్ వెంకట పద్మజ దంపతులు, ఏలూరుకు చెందిన ఆర్.రాంబాబు, వెంకటనాగలక్ష్మీ దంపతులు రూ.45వేలు చెల్లించి పూజలో కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

'సాక్షి' ఫొటోగ్రాఫర్ నవాజ్‌కు బహుమతి



బీచ్‌రోడ్డు: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఇటీవల పర్యాటక శాఖ నిర్వహించిన వీడియో, ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలకు శనివారం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో కలెక్టర్ హరేందిర ప్రసాద్ బహుమతులు అందజేశారు. ఫొటోగ్రఫీ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన 'సాక్షి' ఫొటోగ్రాఫర్ నవాజ్‌కు కలెక్టర్ ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు.

కనకదుర్గమ్మకు సారె అందజేత


సారె తీసుకెళ్తున్న ఈవో కె.శోభారాణి

డాబాగార్డెన్స్: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనక దుర్గమ్మకు విశాఖలోని కనక మహాలక్ష్మి ఆలయం నుంచి సారె అందజేశారు. శరన్నవరాత్రుల సందర్భంగా శనివారం కనక మహాలక్ష్మి ఆలయ ఈవో కె.శోభారాణి నేతృత్వంలో దుర్గమ్మకు పసుపు, కుంకుమ, లడ్డూ ప్రసాదం, గాజులు, చీరను సారెగా అందజేశారు. ఈ సంప్రదాయం ఏటా కొనసాగుతుందని ఈవో తెలిపారు. ఏఈవో ఆనంద్ కుమార్, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

జైలును సందర్శించిన బోర్డు ఆఫ్ విజిటర్స్ బృందం


మహిళా ఖైదీలతో మాట్లాడుతున్న బోర్డు ఆఫ్ విజిటర్స్ ప్రతినిధులు

ఆరిలోవ: విశాఖ కేంద్ర కారాగారాన్ని శనివారం బోర్డు ఆఫ్ విజిటర్స్ బృందం సందర్శించింది. బోర్డు ఆఫ్ విజిటర్స్ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి చెన్నంశెట్టి రాజు ఆధ్వర్యంలో బృందం జైలులో పర్యటించింది. పలు బ్యారక్‌లకు వెళ్లి ఖైదీలతో మాట్లాడి, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళా ఖైదీల బ్యారక్‌ను సందర్శించి, వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి జైలు పర్యవేక్షణాధికారి ఎం. మహేష్ బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోర్డు సభ్యులు కలెక్టర్ ఎం.ఎన్ హరేందిర ప్రసాద్, డిప్యూటీ పోలీస్ కమిషనర్, జిల్లా విద్యా శాఖాధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి, జిల్లా వ్యవసాయాధికారి, జిల్లా ఉపాధి కల్పాణాధికారి, జిల్లా పారిశ్రామికాధికారితో పాటు జైల్ పర్యవేక్షణ, ఉప పర్యవేక్షణాధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జైల్ లోపల ముద్దాయిలకు అందుతున్న సౌకర్యాలు, కల్పించాల్సిన సౌకర్యాలు, జైల్ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణ గురించి చర్చించారు.

ఏయూ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్‌కు అరుదైన గౌరవం



విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. అమెరికా ప్రభుత్వం నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మక 'ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్ (ఐవీఎల్‌పీ)'లో పాల్గొనేందుకు ఆయన ఎంపికయ్యారు. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 18వ వరకు యూఎస్‌లో జరిగే ఈ కార్యక్రమానికి భారత్ నుంచి ఏకైక ప్రతినిధిగా ప్రొఫెసర్ స్టీఫెన్ పాల్గొననున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 దేశాల నుంచి కేవలం 25 మందిని మాత్రమే ఎంపిక చేసిన ఈ కార్యక్రమంలో ఆయన అమెరికాలోని వాషింగ్టన్ డీసీ, కాలిఫోర్నియా, ఆరిజోనా, నార్త్‌కరోలీనా రాష్ట్రాలను సందర్శించి 'యూనివర్సిటీ ఎంగేజ్‌మెంట్' అంశంపై వివిధ సదస్సులలో దేశం తరపున ప్రసంగాలు అందించనున్నారు. అదే విధంగా ఎంపికైన 25 మందికి అమెరికా ప్రభుత్వ అతిథులుగా ఆహ్వానిస్తూ ప్రత్యేక వీసాను సైతం మంజూరు చేసింది.

హత్య కేసులో ముగ్గురి అరెస్ట్

మల్కాపురం: కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఆటో డ్రైవర్ గణేష్‌ను హత మార్చిన కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు తరుణ్, సహకరించిన అతని తమ్ముడు సోమరాజు, అశోక్‌లను శనివారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవికుమార్ తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఎ.పి. ఫోన్: 0891-2537792. ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

కు:
ఋణగ్రహీత: M/s శ్రీ శ్రీనివాస స్టోన్ క్రషర్, ప్రొప్రయిటర్: శ్రీ రోమాల శ్రీనివాసరావు, ప్రొప్రయిటర్: చిరునామా–1: ఎస్.నెం. 178/1, మెయిన్ రోడ్డు, వాకపల్లి గ్రామం, దేవరపల్లి మండలం, విశాఖపట్నం-530013, ఆంధ్రప్రదేశ్. ప్రొప్రయిటర్: చిరునామా–2: శ్రీ రోమాల శ్రీనివాసరావు, తండ్రి: రోమాల సూరిబాబు, డి.నెం. 9–30, పోతయ్యరాజుపాలెం గ్రామం, సుజాతనగర్, విశాఖపట్నం-530051. హామీదారు: శ్రీ టి. గురువా రెడ్డి, తండ్రి: లేటు మల్లా రెడ్డి, ఫ్లాట్ నెం. T1, [illegible], విశాఖపట్నం-530028.
డియర్ సార్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి వసూలు కొరకు M/s శ్రీ శ్రీనివాస స్టోన్ క్రషర్ యొక్క ఋణగ్రహీతలు/హామీదారులకు చెందిన ఆస్తుల అమ్మకం.

బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును నోటీసులో కలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్‌నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావు పేట, విశాఖపట్నం 530001, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది 18.09.2024న జారీచేసినారు. ఇంతవరకు మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్–2002 యొక్క 8వ రూల్‌తో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద క్రింది సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి గారు ఆస్తిని తేది 14.05.2025న స్వాధీన పరుచుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీన పరుచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. [illegible]

[illegible]

తనఖా ఆస్తి–02: (డాక్యుమెంట్ నెం. 1277/2014, పెందుర్తి ఎస్ఆర్ఓ, టి.గురువారెడ్డి పేరునగల ఆస్తి). విశాఖపట్నం జిల్లా, జీవీఎంసీ, పెందుర్తి ఎస్ఆర్ఓ, లక్ష్మీపురం, పోతయ్యరాజుపాలెం గ్రామం, పట్టా నెం. 222, సర్వే నెం. 112/5 నందు 165 చ॥గ॥ లేదా 137.961 చ॥మీ॥ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: 20 అ॥ రోడ్డు, దక్షిణం: 30 అ॥ రోడ్డు, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: టి. గురువా రెడ్డి స్థలం.

తేది: 18.09.2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఎ.పి. ఫోన్: 0891-2537792. ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

కు:
ఋణగ్రహీత(లు): (1). M/s. శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా–I: రిజిస్టర్డ్ ఆఫీసు: # డి.నెం. 7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212. చిరునామా–II: మరొక ఆఫీసు: M/s. శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.50-28-16/1, టీపీటీ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. చిరునామా–III: యూనిట్/వర్క్స్(సొంతం): M/s. శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్.నెం. 113, చేబ్రోలు, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212. (2) డైరెక్టర్: శ్రీ పుష్పనేని శివ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ పుష్పనేని అబ్బయ్య, చిరునామా–I: # పుష్పనేని నివాస్, 50-28-16/1, టీపీటీ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. చిరునామా–II: శ్రీ పుష్పనేని శివ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ పుష్పనేని అబ్బయ్య, C/o. M/s. శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 7-153, తెనాలి రోడ్డు, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212. (3) డైరెక్టర్: శ్రీమతి పుష్పనేని లలిత కుమారి, భర్త: పుష్పనేని శివ నాగేశ్వరరావు, చిరునామా–I: # పుష్పనేని నివాస్, 50-28-16/1, టీపీటీ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. చిరునామా–II: శ్రీమతి పుష్పనేని [illegible]

[illegible]

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనప్రాయంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 15.10.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 15.10.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) మెస్సర్స్ దీప ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ కోరాడ రామ గోపాల్ (అలియాస్ కె వివిఎస్ఎస్ రామ గోపాల్), తండ్రి: కోరాడ రామారావు, ఆఫీసు చిరునామా: 47-14-1/26, షాపు నెం. 5, 305, 3వ అంతస్తు, సాయి షాపింగ్ సెంటర్, ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016. 2) మెస్సర్స్ దీప ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ కోరాడ రామ్ గోపాల్ (అలియాస్ కెవివిఎస్ఎస్ రామ గోపాల్), తండ్రి: కోరాడ రామారావు, యూనిట్ చిరునామా: డి.నెం. 25-4-86/2, ఫేజ్-II, MIG-II, GVMC పంప్ హౌస్ ఎదురుగా, వినాయకనగర్, వుడా కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. 3) మెస్సర్స్ దీప ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ కోరాడ రామ్ గోపాల్ (అలియాస్ కె వివిఎస్ఎస్ రామ గోపాల్), తండ్రి: కోరాడ రామారావు, డి.నెం. 8-44-16, చినవాల్తేరు, విశాఖపట్నం-530017. 4) శ్రీ కోరాడ రామ్ గోపాల్ (అలియాస్ కెవివిఎస్ఎస్ రామ గోపాల్), తండ్రి: కోరాడ రామారావు, మెస్సర్స్ దీప ట్రేడర్స్ ప్రొప్రయిటర్: డి.నెం. 8-52-2, పాత సిబిఐ ఆఫీసు దౌన్, వాల్తేరు, విశాఖపట్నం-530017. హామీదారులు: 5) శ్రీమతి కోరాడ దీపమణి, భర్త: కోరాడ వివిఎస్ఎస్ రామ గోపాల్, డి.నెం. 8-52-2, పాత సిబిఐ ఆఫీసు దౌన్, వాల్తేరు, విశాఖపట్నం-530017. 6) శ్రీమతి కోరాడ సత్యవేణి అప్పమాంబ, భర్త: కోరాడ రామారావు, డి.నెం.8-52-2, పాత సిబిఐ ఆఫీసు దౌన్, వాల్తేరు, విశాఖపట్నం-530017.

బకాయి మొత్తం: తేది.30-06-2025 నాటికి బకాయి రూ. 4,04,96,473/- [illegible]

[illegible]

రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల మొత్తం
రూ. 1,70,50,000/-	రూ. 17,05,000/-	రూ. 1,71,000/-
రూ. 49,50,000/-	రూ. 4,95,000/-	రూ. 46,000/-

2 [illegible]

రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల మొత్తం
రూ. 28,50,000/-	రూ. 2,85,000/-	రూ. 28,500/-
రూ. 34,00,000/-	రూ. 3,40,000/-	రూ. 34,000/-

3 [illegible]

రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల మొత్తం
రూ. 49,50,000/-	రూ. 4,95,000/-	రూ. 50,000/-
రూ. 60,75,000/-	రూ. 6,07,500/-	రూ. 61,000/-

4 [illegible]

రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల మొత్తం
రూ. 2,00,83,000/-	రూ. 20,08,300/-	రూ. 2,01,000/-

5 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): M/s. JMR ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం-530003. మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ కొణతాల అప్పలనాయుడు, తండ్రి: లేటు సూరరాజు, ఫ్లాట్ నెం.303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం-530003. పార్ట్‌నర్: శ్రీమతి గంగుల రోహిణి, భర్త: రమేష్, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం-530003. హామీదారు: M/s. జయకృష్ణ స్టీల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్: శ్రీ కొణతాల అప్పలనాయుడు, డి.నెం 26-8-63, రాజారామ్ మోహన్‌రాయ్ రోడ్డు, వెలంపేట, మున్సిపల్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం-530001. హామీదారు: శ్రీమతి గంగుల రోహిణి, భర్త: రమేష్, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం-530003. హామీదారు: శ్రీ కొణతాల అప్పలనాయుడు, తండ్రి: లేటు సూరరాజు, ఫ్లాట్ నెం.303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం-530003.

బకాయి మొత్తం: తేది. 31.08.2025 నాటికి రూ. 5,55,43,518.00 (అక్షరాల ఐదు కోట్ల యాభై ఐదు లక్షల నలభై మూడు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

(భీమునిపట్నం ఎస్ఆర్ఓ, రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2177/2011 తేది. 06.07.2011) : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, కమ్మరిపాలెం గ్రామం, జిరాయితీ పట్టా నెం. 06, సర్వే నెం. 48/2లో M/s. జయకృష్ణ స్టీల్స్, ప్రొప్రయిటర్ శ్రీ కొణతాల అప్పలనాయుడు పేరునగల 3388 చ॥గ॥ (డాక్యుమెంట్ ప్రకారం), వాస్తవంగా 3080 చ॥గ॥ ఖాళీ స్థలం. ఆస్తికి హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) ఉత్తరం: కనకాల సూర్యాయమ్మ భూమి మరియు జేమ్స్ రాజో భూమి, దక్షిణం: కొండ్రపెంటయ్య భూమి మరియు గవర్నమెంట్ భూమి, తూర్పు: బొర్ల అప్పారావు భూమి మరియు మెయిన్ రోడ్డుకు వెళ్లే రోడ్డు కొరకు విడిచిపెట్టిన ఉత్తరంవైపు టి. శ్రీనివాసరావు భూమి, పడమర: కాగుపాటి కమల లక్ష్మీ భూమి. గూగుల్ కో ఆర్డినేట్స్: 17.892055N,83.429762E

రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల మొత్తం
రూ. 1,43,80,300/-	రూ. 14,38,030/-	రూ. 1,44,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో 'బయ్యర్ రిజిస్ట్రేషన్' లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 24.09.2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా